అన్నదాత కుటుంబాలను ఆదుకుంటాం

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

బాధిత కుటుంబానికి రైతు బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, జనవరి 12 : అన్నదాతల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుక్కాపురం గ్రామానికి చెందిన రైతు మద్ది లేటి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల రైతు బీమా చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బీమా పథకం బాధిత కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. మృతుడి భార్య లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేయకుండా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్,రఘు రెడ్డి, శ్రీనివాసరెడ్డి,వెం కటేశ్వర్లు, శ్రీపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పెబ్బేరులో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

శ్రీరంగాపురం, జనవరి 12 : ఉమ్మడి పెబ్బేరు మండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని పెబ్బేరు మండలంలో 141, శ్రీరంగాపురం మండలంలో 53మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు శైలజ, గాయత్రి, జెడ్పీటీసీలు పద్మ, రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, తాసీల్దార్లు లక్ష్మి, మురళీగౌడ్, ఎంపీడీవోలు ప్రవీణ్ కుమార్, ప్రసన్నకుమారి, డిప్యూటీ తాసీల్దార్ లక్ష్మీ కాంత్,నాయ కులు,అ ధికారులుపా ల్గొన్నారు.

రాజకీయ పార్టీ నేతలు సహకరించాలి

- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు

సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ తిరుపతిరావు

వనపర్తి, జనవరి 12 :పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలనేతలు సహకరించాలని అదనపు కలెక్టర్ తిరుపతిరావు అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వివిధ పార్టీల నాయకులు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పూర్తి సమాచారంతో కూడిన ఓటరు జాబితాను రూపొందిస్తామని, నకిలీ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాలో నుంచి తొలిగిస్తామని తెలిపారు. అంతేకాక మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం పరిధిలో ఏర్పాటు చేయనున్న ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలను తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పానగల్, జనవరి 12 : కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు చెందిన నేషనల్ వాటర్ ఇన్‌ఫార్మాటిక్ సెంటర్ డైరెక్టర్ రాజ్‌కుమార్ మిత్రా, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం తండాలో కేంద్ర పథకాలపై ఎల్‌ఈడీ స్క్రీన్లతో గిరిజనులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, డీఆర్‌డీవో నర్సింహులు, లీడ్ జిల్లామేనేజర్అ మౌత్ పవార్,ఎం పీడీవో రఘురామ్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్‌గా అదనపు కలెక్టర్

గద్వాల అర్బన్, జనవరి 12 : గ్రంథాలయాల సంస్థ చైర్మన్‌గా అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రంథాలయ సంస్థల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

రియల్ ఎస్టేట్ నూతన కార్యవర్గం ఏర్పాటు

కొత్తకోట, జనవరి 12 : కొత్తకోట, మదనాపురం మండలాల రియల్ ఎస్టేట్ ఏజెంట్ల నూతన కార్యవర్గాన్ని బ్రహ్మంగారి గుడి వద్ద శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా వెంకటేశ్ వెంకట్‌రెడ్డి, వెంకటన్నగౌడ్, అధ్యక్షుడిగా పెంటన్నయాదవ్, ఉపాధ్యక్షుడిగా రమేశ్, కార్యదర్శిగా రవి, కోశాధికారిగా శ్రీనివాసులు, సహాయ కోశాధికారిగా భాస్కర్, ప్రచార కార్యదర్శిగా నరేశ్, కురుమన్న, సలహారులుగా మక్బూల్, లాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా రాంచంద్రారెడ్డి, ఈశ్వర్, తిరుపతయ్య, విష్ణు, కృష్ణ, శ్రీనులనుఎ న్నుకున్నట్లుతెలి పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥
9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

- ఎమ్మెల్యే విజయుడు
- వివేకానందుడికి నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

అలంపూర్, జనవరి 12 : యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద అని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శుక్రవారం అలంపూరు పట్టణంలో వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తితో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శిబిరంలో 100 మందికి పైగా యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అంతకు ముందు విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ సొసైటీ అధ్యక్షుడు రజిని, ఉపాధ్యాక్షుడు ప్రశాంత్,కార్యదర్శి రంగస్వామి,సభ్యులు సంజీవనాయుడు,పోలీస్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లిలో..

ఉండవెల్లి, జనవరి 12 : మండల కేంద్రంలో ఆదర్శ యువజన సంఘం అధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పుల్లూరు గ్రామంలో నిర్వహించిన వివేకానంద జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే విజయుడు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద జీవితాన్ని అదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారయణమ్మ, గజేందర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, వివేకానంద యూత్ నాయకులు పాల్గొన్నారు.

మహోన్నతుడు: జెడ్పీ చైర్మన్

వనపర్తి, జనవరి 12 : వివేకం,విజ్ఞానం కలబోసిన మహోన్నతమైన వ్యక్తి వివేకానందుడని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలో వివేకానంద చౌరస్తాలోని హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్‌లతో కలిసి జెడ్పీ చైర్మన్ వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు నేటి తరం, భావి భారతావనికి సంపదగా నిలవాలని సూచించారు. భారతీయులకు దిశ, దశ నిర్ధేశం చేసిన చిరస్మరణీయుడు వివేకానంద స్వామి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, హిందూ వాహిని ఆర్గనైజేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ అభిలాష్, వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, పరంజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు అరుణ్‌గౌడ్, మహిళా విభాగం కన్వీనర్ మమత, కార్యకర్తలు నంద, హర్ష, వినయ్ పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, జనవరి 12 : జిల్లా కేంద్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాల సదన్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీసీపీవో రాంబాబు, సూపరింటెండెంట్ లక్ష్మి, రేణుక, సంతోషం, సైదమ్మ పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట, జనవరి 12 : స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత పయనించాలని జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ గాధం రాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా నడవాలని, సమాజ శ్రేయస్సుకు తోడ్పాలన్నారు. 50మంది రక్తదానం చేసినట్లు గాధం పరమేశ్ తెలిపారు.

వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే విజయుడు



వనపర్తి: వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీ చైర్మన్, కలెక్టర్

అలాగే కొత్తకోటలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి జెడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అలాబాషా, బాల్‌నారాయణ, మన్యం కొండ, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.

అయిజలో..

అయిజ రూరల్ , జనవరి 12 : మండలంలోని సంకాపురం గ్రామంలో రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి సభ్యుడు సత్యనారాయణ సభ్యులు కృష్ణ, గోపాల్, గ్రామస్తులు శేఖర్, తిమ్మప్ప, దేవరగోపాల్, రాముడు, రామాంజనేయులు, సంజన్న, గోపికృష్ణ, బజారి, నాగరాజు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, జనవరి 12 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ రమేశ్ లింగం ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్లు రామాంజనేయులుగౌడ్, నర్సింహులు,అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు, జనవరి 12 : స్వామి వివేకానంద జీవితం యువతకు దిక్సూచి, స్ఫూర్తిదాయకమని వివేకానంద సేవా సమితి ప్రతినిధి యాంకి లింగన్న అన్నారు. శుక్రవారం సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్కారు దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు దివాన్జీ ప్రభాకర్‌రావు, సంతోష్‌కుమార్, బాలు, శ్రీను, రాజేశ్, రాము పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం, జనవరి 12 : మండలకేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో హిందూవాహిని ఆధ్వర్యంలో వివేకనందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ రాంనారాయణ హాజరైయారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్, శ్రీకాంత్, నితిన్‌కుమార్, శ్రీకాంత్‌యాదవ్, శాంతన్న, లక్ష్మయ్య, సాయిలు యాదవ్, రాములు యాదవ్, కృష్ణ, రాకేశ్, సాయికుమార్, సాంబశివుడు, శివ పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లాఘణపురం, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో వివేకానంద విగ్రహానికి శుక్రవారం బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, విక్రమ్, గోపాల్, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

చిన్నంబావిలో..

చిన్నంబావి, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండలంలోని పెద్దదగడ గ్రామంలో శుక్రవారం జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్‌సింగ్ మాట్లాడారు. కార్యక్రమంలో యువకులు కృష్ణ, కురుమయ్య, బుచ్చన్న, బాస్కర్, కరుణాకర్, శేఖర్, విజయ్, రామకృష్ణ, విష్ణు, గోపాల్, బాలరాం, కిరణ్, జగన్, శ్రీను, సురేందర్, అంజి, శంకర్ పాల్గొన్నారు.

ఊరెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి

- జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్,జనవరి 12 : సంకాంత్రి పండుగకు ఊరు వెళ్లే వారు తమ ఇంట్లో డబ్బులు, బంగారు నగలు, విలువైన వస్తువులను ఉంచుకోకుండా జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని ఎస్పీ రితి రాజ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. పండుగకు ఊరు వెళ్లే వారు సామాజిక మాధ్యమాల్లో ఊరు వెళ్తున్నట్లు పెట్టకూడదని, స్వీయ రక్షణకు ఇంట్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఊరు వెళ్తున్న సమయంలో తమ వివరాలు పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని సూచించారు. అనుమానం ఉన్న వ్యక్తులపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి

అమరచింత, జనవరి 12 : సంక్రాంతి పండుగకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకూడదని, అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం ప్రకటనలో ఎస్సై జగన్‌మోహన్ సూచించారు. పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని మీ వంతు సహకరంగా మీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పండుగ పూట ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందిస్తే రాత్రి పూట ఆ ఏరియాలో సిబ్బందితో గస్తీ నిర్వహిస్తామన్నారు.

ఫిర్యాదు చేయాలి

మదనాపురం, జనవరి 12 : సంకాంత్రి సెలవులకు సొంత ఊళ్లు, దూర ప్రాంతాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మురళి సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కొత్త వ్యక్తులు తిరిగితే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. చోరీలకు పాల్పడే వారు తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తుంటారని అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను పోలీసులకు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చెక్కు అందజేస్తున్న సీపీఐ నాయకుడు నారాయణ

వడ్డేపల్లి, జనవరి 12: శాంతినగర్‌కు చెందిన రాజ్‌కుమార్ గుండె పోటుతో మృతి చెందగా శుక్రవారం సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం సీనియర్ నాయకుడు పూర్ణ చంద్రరావుతో ప్రాంత విశేషాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు రామచందర్, గోవిందు, మద్ది లేటి, జ్యోతి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో అధ్యయనోత్సవాలు

ఇటిక్యాల, జనవరి 12: బీచుపల్లి క్షేత్రములోని కోదండరామాలయంలో అధ్యయనోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయ. శుక్రవారం ఆలయ అర్చకులు భువనచంద్ర శిష్య బృందం ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాతసేవ, తిరువారాధన, ప్రబంద పారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విశేషమైన ప్రసాదాలతో కుడారై ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ సురేందర్‌రాజు పాల్గొన్నారు.

సింగిల్ విండో కార్యాలయం తనిఖీ

పాన్‌గల్, జనవరి 12 : మండలంలోని సింగిల్‌విండో కార్యాలయాన్ని శనివారం సింగిల్‌విండో జిల్లా కార్యనిర్వాహక అధికారి కిరణ్ తనిఖీ చేశారు. విండో సిబ్బంది హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా కొంతమంది సిబ్బంది గైర్హాజరు కావడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది అమీర్, రమేశ్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 12 : జిల్లాలోని ఎంసీహెచ్‌లో మరింత మెరుగైన వైద్యలను అందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్‌ను శుక్రవారం అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్‌తో కలిసి కలెక్టర్ సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బాలింతలతో దవాఖానలో వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులకు అందిస్తున్న భోజనంపై ఆరా తీశారు. అదేవిధంగా దవాఖాన ఆవరణలో క్రిటికల్ కేర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. టీ హబ్‌లో జరుగుతున్న టెస్టుల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంసీహెచ్‌లో వైద్యులందిస్తున్న సేవ లు చాలా అద్భుతంగా ఉన్నాయని, మీ సేవలతో వనపర్తి జిల్లా వైద్యసేవలో రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచే స్థాయికి చేర్చాలని సూచించారు. అనంతరం వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ నరేందర్‌కుమార్, సీఎస్ఆర్ఎమ్‌వో రవిశంకర్ , ఆర్ఎంవో బంగారయ్య, హెచ్‌వోడీ కిరణ్మయి, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

- ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్

గద్వాల అర్బన్, జనవరి 12 : మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని ట్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్ కార్యాలయంలో ఎస్సీ రితి రాజ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 24మందికి శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతు మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతాయని వివరించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్ల మీదకు పంపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది కృష్ణవర్ధన్ నాయుడు, నారాయణ, రమేశ్, కుర్మన్న ఉన్నారు.

జిల్లాస్థాయి చెస్ పోటీలు ప్రారంభం

వనపర్తి టౌన్, జనవరి 12: జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి చెస్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డి, జిల్లా క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. విజేతలైన వారికి జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రథమ బహుమతి 2 తులాల వెండి, ద్వితీయ బహుమతి తులం వెండి బహుమతులను అందించనున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కన్వీనర్ కృష్ణయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు గణేశ్‌కుమార్, జేఏసీ నాయకులు వేణుగోపాల్, శివ, అధ్యక్షుడు ప్రభు, నర్సింహ, దాత రామకృష్ణారెడ్డి దంపతులు, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'బేటీ బచావో..బేటీ పడావో'

గద్వాల రూరల్, జనవరి 12 : మండలంలోని జమ్మిచేడులోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు శుక్రవారం బేటీ బచావో..బేటీపడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ సరోజ బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక నేరాల నుంచి పిల్లల్ని రక్షించే చట్టం, లింగ సమానత్వం, లింగ వివక్ష, లింగనిర్ధారణ చట్టం హెల్ప్‌లైన్ నెంబర్లు 1098, 181, 14567,100పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి, పాల్గొన్నారు.

డైట్‌సెట్ రెండో విడుత కౌన్సిలింగ్

వనపర్తి టౌన్, జనవరి 12 : డైట్‌సెట్ రెండో విడుత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని జిల్లా పరీక్షల విభాగాధిపతి గణేశ్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలి పారు. ఈనెల 17న మహబూబ్‌నగర్‌లోని డైట్ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన, 18 నుంచి 22వరకు ర్యాంకుల ఆధారంగా వెబ్ కౌన్సిలింగ్, 25న సీట్ల కేటాయింపు, 26 నుంచి 29 వరకు కళాశాలలో విద్యార్థులు జాయినింగ్ రిపోర్ట్ చేయాలన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకు అభ్యర్థుల జాయినింగ్ రిపోర్ట్‌ను ఆయా కళాశాలల వారు యూనివర్సిటీకి సబ్మిట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు

అయిజ, జనవరి 12 : పట్టణంలోని పలు కాలనీలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

పాన్‌గల్, జనవరి 12 : క్రీడలు మానసికోల్లాసం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని డీవైఎఫ్ఐ నాయకులు వెంకటయ్య, కేవీపీఎస్ నాయకులు భగత్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం మండలంలోని రేమద్దుల గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా వ